ప్రకాశం జిల్లా తేది:06.03.2025

**రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా రాక నేపధ్యంలో అత్యంత పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్, ఐపీఎస్., గారు**

**రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ గారు**

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీన మార్కాపురం విచ్చేయుచున్న సందర్భంగా ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్ ఐపియస్ గారు మరియు జిల్లా అధికారులు పరిశీలించారు. ఆనంతరం ముఖ్యమంత్రి గారి పర్యటన నిమిత్తం నియమించిన ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు.

మార్కాపురం తర్లుపాడులోని అల్లూరి పోలేరమ్మ గుడి పైన ఉన్నహెలిప్యాడ్ ప్రదేశం, కార్యకర్తల సమావేశం ప్రదేశాన్ని, సభ వేదిక, పార్కింగ్ ప్రాంతాలను, సీఎం కాన్వాయ్ రూట్ మరియు చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

అనంతరం ఎస్పీ గారు వీఐపీల వాహనాల రాక, సభా స్థలంలో డయాస్, పార్కింగ్ ఏరియా, సీఎం ప్రవేశం, నిష్క్రమణ స్థలాలను, హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ఉన్న రూట్ ను, క్షుణ్ణంగా పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. సీఎం పర్యటన సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా మరియు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, ఇతర శాఖల సమన్వయంతో అన్ని చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ గారి ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఈ అంతర్జాతీయ వేడుకలలో మహిళలు ఎక్కువ మంది పాల్గొనడం జరుగుతుందని, బందోబస్తు

నిమిత్తం మహిళా సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. సీఎం గారి పర్యటన నిమిత్తం పూర్తి స్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా ఎస్పీ గారి వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, SSG డిఎస్పీ పోతురాజు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మార్కాపురం సీఐ సుబ్బారావు, ఎస్సైలు మరియు తదితరులు ఉన్నారు.






